# 0202 (N)

SET

Total No. of Questions - **16**

Total No. of Printed Pages - **4**

**Regd. No.**

## Part - II

# TELUGU (NEW), Paper - II

## (Second Language)

## మాదిరి ప్రశ్నాపత్రం

(విద్యా సంవత్సరం 2021–22 మాత్రమే)

***Time :* 3 Hours** **Max. Marks : 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** క్రింది పద్యాలలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. (1 × 8 = 8)

1. భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ బొత్తుఁ బెంపునుం
గరుణయుఁ గల్గి యుండు ననఁగా నుతిఁ గన్నది; యందు సద్గుణో
త్తరులరు నీవు నీ యనుఁగుఁ దమ్ముఁడు నీ; తనయుల్ యశోధురం
ధర శుభ శీలు; రీ సుచరిత క్రమ మిప్పుడుఁ దప్పనేటికిన్!

2. వారలు శాంతశూరులు; భవచ్చరణంబులు గొల్వఁబూని యు
న్నారటుఁగాక మీ కది మనంబున కప్రియమేని నింతకుం
బోరికి వచ్చుచుండుదురు; భూవర! రెండు దెఱంగులందు నీ
కారయఁ బథ్యమేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా!

3. ఆ సమయంబునందు దివిజాపగ వేగము దుస్సహంబుగాఁ
జేసి మహాఘనధ్వనివిజి న్నిజనిస్వనముల్ జగత్త్రయ
త్రాసకరంబులై మొరయ దారుణలీల హిమాచలాభమై
భాసిలు శంభుమస్తకముపైఁ బడియెం గడు నద్భుతంబుగాన్.

**II.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. 'భగీరథ ప్రయత్నం' పాఠ్య సారాంశం రాయండి.
2. సిద్ధప్ప జ్ఞానబోధలోని నీతులు వివరించండి.
3. 'ఆడపిల్లలంటెనే' పాటలో కవి చిత్రించిన స్త్రీల శ్రమతత్త్వాన్ని విశ్లేషించండి.



P.T.O.

**III.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. ముసలి గద్ద మార్జాల వృత్తాంతాన్ని రాయండి.
2. పాఠ్యాంశం ఆధారంగా చిందు భాగోతం ప్రదర్శన గురించి తెలుపండి.
3. సృజనాత్మకత గురించి రచయిత అభిప్రాయం తెలుపండి.

**IV.** క్రింది వానిలో **రెండు ప్రశ్నలకు** 15 పంక్తులలో సమాధానం రాయండి. (2 × 4 = 8)

1. ముద్దు రామకృష్ణయ్య గారి సంకల్పం తెలుపండి.
2. ముద్దు రామకృష్ణయ్య విదేశయాత్ర కోసం విద్యాశాఖ అనుమతి గురించి రాయండి.
3. ముద్దు రామకృష్ణయ్యకు విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం డబ్బు సమస్య ఎలా తీరింది?
4. ఇంగ్లండులో ముద్దు రామకృష్ణయ్య విద్యాభ్యాసం ఎలా సాగింది?
5. ఇంగ్లండులో ముద్దు రామకృష్ణయ్య విద్యాభ్యాసం ఎలా ప్రారంభమైంది?

**V.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. సుచరితక్రమమిప్పుడు తప్పనేటికిన్
2. సత్యశుభదాయకమయ్యును దైవముండెడున్
3. నుతింపఁగా సకలదైవతకోటులకైన శక్యమే
4. ఐక్యమయ్యెదరు నిటుల అవని విడిచి
5. గురుని మదిలోన నిల్పుట గుర్తువచ్చు
6. ఏ లెక్క జూసినా నువు జేసె కష్టమే ఎక్కువాయే

**VI.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. వివాహం విద్యానాశాయ
2. ప్రథమ ప్రయత్నం విఫలమయింది
3. సిగ్గుతో నా బాధను ఎవరికీ చెప్పుకోలేదు
4. పాలముంచినా నీట ముంచినా నీదే భారం
5. వారి పాదాలపైన నెత్తిపెట్టివారికి మొక్కితిని
6. నా జాతికి నావలన పాడుమాట రానివ్వను

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. సభలో శ్రీకృష్ణుడు ఎలా ఉన్నాడు?
2. గంగ ఏ పేర్లతో పాయలుగా ప్రవహించింది?
3. శరీర అవయవాలను సిద్ధప్ప ఏమని భావించాడు?
4. "కోపమంత చేదు ఫలము లేదు" వివరించండి?
5. స్త్రీ త్యాగనిరతిని తెలుపండి.

**VIII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. ముసలి గద్దను చూసి బిడాలము ఏమనుకుంది?
2. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్యసేవను తెలుపండి.
3. తెలుగుభాషను ఆదరించడంలో సంస్థానాల కృషిని తెలుపండి.
4. భుజకీర్తులు, కిరీటాల తయారీ ఎలా జరిగేది?
5. ఆర్ద్రాకృష్ణ ఊహించిందేమిటి?

**IX.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. కౌరవ సభకు రాయబారిగా ఎవరు వచ్చారు?
2. తిక్కన ఎవరి ఆస్థాన కవి?
3. 'నాకము' అనగానేమి?
4. గంగను శిరస్సుపై ఎవరు ధరించారు?
5. ఎవరి కోపం వల్ల సగరపుత్రులు భస్మం అయ్యారు?
6. వరకవి సిద్ధప్పకు ఏయే విద్యలలో ప్రావీణ్యం ఉన్నది?
7. సుఖదుఃఖాలను ఒకే విధంగా చూసేదెవరు?
8. బ్రతుకు పండేది ఎప్పుడు?
9. ఆకు రాల్చినట్లు కష్టాలు మరిచేది ఎవరు?
10. 'ఆడపిల్లలంటెనే' పాఠ్యభాగం ఏ సంపుటి లోనిది?

**X.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. నీతిచంద్రికకు ఆధార గ్రంథాలేవి?
2. దయాళువులకు కరస్థమైనది ఏది?
3. లోకమే కుటుంబమని భావించు వారెవరు?
4. తెలంగాణాలోని మొదటి పత్రిక ఏది?
5. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం ఏ సంవత్సరంలో స్థాపించారు?
6. ఎల్లమ్మ ఏ వయసులో రంగస్థల ప్రవేశం చేసింది?
7. ఎక్కడినుండి ఎక్కడి వరకు ఎల్లమ్మ రహదారి అని పిలుస్తారు?
8. న్యాయమున్నచోట ఎవరు ఉంటారు?
9. భారతదేశపు 'మిస్సైల్ మ్యాన్' అని ఎవరికి పేరు?
10. 'సృజనాత్మకత' ఎక్కడి నుండి ప్రభవిస్తుంది?

**XI.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. వృత్త్యనుప్రాస
2. అంత్యానుప్రాస
3. ఉపమాలంకారం
4. అర్థాంతరన్యాసాలంకారం

**XII.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. శబ్దాలంకారాలు అనగానేమి?
2. 'పాప సంహరుడు హరుడు' ఏ అలంకారం?
3. కమలాక్షు నర్చించు కరములు కరములు ఏ అలంకారం?
4. 'యమకం' అనగానేమి?
5. 'ఉపమేయం' అనగానేమి?
6. 'ఉత్ప్రేక్ష' అనగా అర్థం ఏమిటి?
7. ఉపమాన, ఉపమేయములకు రెండింటికి భేదం ఉన్నా లేనట్లు చెప్పడం ఏ అలంకారం?
8. 'స్వభావోక్తి' అలంకారం అనగానేమి?
9. 'దుఃఖపుటగ్ని' ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.
10. ఉపమావాచకాలు ఏవి?

**XIII.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. ఉత్పలమాల
2. శార్దూలం
3. కందం
4. తేటగీతి

**XIV.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. 'లఘువు' అనగానేమి?
2. 'ఛందస్సు' అనగానేమి?
3. ప్రాస అనగానేమి?
4. యతి అనగానేమి?
5. పద్యాలు ప్రధానంగా ఎన్ని రకాలు?
6. 'చంపకమాల'లో ఎన్నవ అక్షరం యతి స్థానం?
7. 'మత్తేభం'లో వచ్చే గణాలు ఏవి?
8. 'ఆటవెలది' పద్యంలో ప్రతి పాదంలో వచ్చే గణాలు ఏవి?
9. 'ఇంద్రగణాలు' ఎన్ని?
10. సీసపద్యానికి అనుబంధంగా ఉండే పద్యాలు ఏవి?

**XV.** ఈ క్రింది విషయాన్ని $1/3$ వంతు సంక్షిప్తీకరించండి. (1 × 6 = 6)

తెలంగాణా ప్రాంతంలో ఊరూర ఉద్దండులైన సంస్కృతాంధ్ర పండితులున్నప్పటికిని వారు సభలలో సమావేశమై పరస్పర అవగాహన చేసుకునే అవకాశాలు బొత్తిగా లేకుండెను. రాజభాషయైన ఉర్దూ, ప్రాథమిక దశ నుంచి విశ్వ విద్యాలయ దశవరకు బోధనాభాష కావడంవల్ల తెలుగు భాషాభివృద్ధికి గొప్ప సంకట పరిస్థితి యేర్పడినది. ఆ రోజులలో హైదరాబాదు రాష్ట్రం ఒక ప్రత్యేకమైన ద్వీపకల్పముగా సిద్ధమై అక్కడ నివసించే ప్రజలను ఇతర ప్రపంచము నుండి వేరు చేసినది. అందుచేత గత శతాబ్ధమునుంచి భారత స్వాతంత్ర్య ప్రాప్తివరకు అక్షరాస్యులైన ప్రజల సంఖ్య మిక్కిలి తక్కువగా ఉండెను. సంస్కృతాంధ్ర పండితులు కవులు గ్రాసవాసోదైన్యానికి గురియై పల్లెటూళ్ళలో కృశించిరి. కొద్దిమంది ఉర్దూ, ఫారసీ భాషలతో పరిచయం చేసుకొని ప్రభుత్వ ఆశ్రయముతో తమ పనులను నెరవేర్చుకొనిరి. ఈ విధంగా తెలుగు భాషా వికాసానికి తెలంగాణా ప్రాంతంలో గ్రహణము పట్టినది.

**XVI.** (అ) క్రింద పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని సంభాషణను రాయండి. (5 మా.)

బోనఫైడ్ సర్టిఫికెట్ కొరకు విజ్ఞప్తి చేయడానికి వెళ్ళినపుడు ప్రిన్సిపాల్‌తో సంభాషణ
(ఎన్.సి.సి లో ప్రవేశం – కవాతు – ఆత్మవిశ్వాసం – ధన్యవాదాలు)

(ఆ) క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5 × 1 = 5)

1. 'ఎప్పుడు' అన్నది ఏ భాషా భాగం ?
2. 'స్వాతి అందమైన అమ్మాయి' వాక్యంలో అందమైన అన్నది ఏ భాషా భాగం?
3. 'వీడు అబద్ధాల కోరు' వాక్యంలోని 'వీడు' అన్నది ఏ భాషా భాగం ?
4. 'రాముడు రావణుని సంహరించాడు' వాక్యంలో 'సంహరించాడు' అన్నది ఏ భాషా భాగం?
5. నామవాచకానికి గల మరో పేరు ఏమిటి?